202) గుజ్జరి/రాగమాలిక

ప॥ అన్నియు నడగవే నేనే మఱచితి నవి హరి నీకే తెలిసినవి।
మన్నించి నాకీజన్మ మొసగితివి మర్మగాడు మన్మథు డొకడు॥

చ॥ పలుజన్మముల నే ద్రాగినచనుబాలు గొలచితే నెన్నో నో।
తలిదండ్రులు మరియెందరో తామెక్కడ నున్నారో।
తలకింపగ నాహారంబునకును తెగినకొలుచులవి యెన్నెన్నో।
యిలపై నే బ్రదికినకాలము యెంతని వ్రాసెనో చిత్రగుప్తుడు॥

చ॥ చినుగుగ జినుగగ గట్టుకోకలకు జెల్లినపత్తి దానదియంతో।
కనకమెంతో నాకాభరణములై కాయంబులతో నొరిసినది।
పెనగి రమించిన కామినీమణుల పేరులెన్నియో తొల్లిటివి।
ఘనముగ నను నిటు భోగించ జేసినకర్మమే యెఱుగు నివియెల్లా॥

చ॥ గరిమల నే గడియించినయిండ్లు గాణాచిచోట్లు యేడేడో।
పొరలినయిడుమలు యెందుకెక్కెనో పొదలితి భువిపై నిన్నాళ్ళు।
అరయగ నందరి కంతర్యామివి అఖిలకారణంబును నీవే।
నిరతపు శ్రీవేంకటేశ్వర దయగలనీచిత్తమెటువలె దలచీనీ॥